ఈజీఎఫ్ ప్రధాన కార్యదర్శిగా కుర్ర సావిత్రి ఎంపికపై హర్షం

ముస్తాబాద్, జనవరి 6 : గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకురాలు కుర్ర సావిత్రి ఏకలవ్య సామాజిక వర్గ అభివృద్ధి సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపికవడంపై బీఆర్ఎస్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కార్యాలయంలో బీఆర్ఎస్ మహిళా నాయకులు శాలువాలు కప్పి సన్మానించారు. ఇక్కడ బీఆర్ఎస్ మహిళా నాయకులు గాండ్ల సుమతి, జానాబాయి, సీనియర్ నాయకులు బొంపెల్లి సురేందర్‌రావు, సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ మేర్గు రాజేశం గౌడ్, సర్వర్‌పాషా,కట్ట బాపురావు, మనోహర్, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, ఎల్లం, జహంగీర్, రాయమల్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అత్యవసర పనులు పూర్తిచేయాలి

వేములవాడ, జనవరి 6: ప్రజల అత్యవసర పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి ఆదేశించారు. సోమవారం వేములవాడ పురపాలక సంఘం కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ మాధవి అధ్యక్షతన జరిగింది. ఎజెండా అంశాలను ఏఈ నరసింహస్వామి చదివి కౌన్సిల్ సమావేశాన్ని ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి మాట్లాడుతూ, వేములవాడ మున్సిపల్ పాలకవర్గం ఏర్పడి ఐదేళ్లయిన సందర్భంగా సహకరించిన అధికారులు, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎజెండాలోని 49 అంశాలతోపాటు 8 టేబుల్ ఎజెండా అంశాలను సమావేశంలో తీర్మానించినట్లు తెలిపారు. సమావేశంలో కమిషనర్ అన్వేశ్, వైస్ చైర్మన్ బింగి మహేశ్, ఏఈలు నరసింహస్వామి, నర్మద, ఇన్‌చార్జి సానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, కౌన్సిలర్లు సంగహనుమవ్వ, రెండు మిద్దెల జయ, నిమ్మశెట్టి విజయ్, జడల లక్ష్మి, నిలం కల్యాణి, జోగిని శంకర్, కందుల శ్రీలత, యాచమనేని శ్రీనివాసరావు, గడ్డమీది లావణ్య, చింతపంటి దివ్య, కొండ పావని, కమ్మరి శిరీష, నరాల శేఖర్, ఇప్పపూల అజయ్, అన్నారం ఉమారాణి, ముప్పిడి సునంద, గూడూరి లక్ష్మి, గోలి మహేశ్, తదితరులున్నారు.

కార్మికులను పర్మనెంట్ చేయాలి

కలెక్టరేట్, జనవరి 6 : మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మూశం రమేశ్ డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్మికులతో కలిసి సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ ఉపాధ్యక్షుడు మూశం రమేశ్ మాట్లాడుతూ, మున్సిపల్ కార్మికులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా నాయకులు అన్నల్‌దాస్ గణేశ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కాసార శంకర్, పట్టణ అధ్యక్షుడు సుల్తాన్ నర్సయ్య, రెడ్డిమల్ల రాజయ్య, రవీందర్, శ్రీనివాస్, మమత, కార్మికులున్నారు.

చైనా మాంజా వాడితే చర్యలు

రాజన్న సిరిసిల్ల, జనవరి 6 (నమస్తే తెలంగాణ) : మనుషుల ప్రాణాలకు ప్రమాదం ఉన్నందున చైనా మాంజాను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ అన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జడ్జి మాట్లాడుతూ చైనామాంజాను ఎట్టి పరిస్థితిలో వాడవద్దని సూచించారు. గుడ్‌టచ్, బ్యాడ్ టచ్‌పై వివరించారు. ఇక్కడ లోక్ అదాలత్ సభ్యు డు చింతోజు భాస్కర్, హెచ్‌ఎం శ్రీనివాస్ ఉన్నారు.

బోయినపల్లి : నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

గంభీరావుపేట : మండల కేంద్రంలో ..

కోనరావుపేట : రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

రూ.15 వేలు అందించాల్సిందే..

- కాంగ్రెస్ ఎన్నికల హామీ అమలు చేసే దాకా పోరాటాలు
- రైతు భరోసా రూ.12 వేల ప్రకటనపై బీఆర్ఎస్ శ్రేణుల నిరసన

రాజన్న సిరిసిల్ల, జనవరి 6 (నమస్తే తెలంగాణ) : ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా పథకం కింద ఎకరాకు రూ.15వేలు పెట్టుబడి సాయం అందించాల్సిందేనని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రైతుభరోసా కింద రైతులకు రూ.12 వేలు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లాలో సోమవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు.

సిరిసిల్ల టౌన్, జనవరి 6: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలిచ్చి రైతుల ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని చంద్రంపేట చౌరస్తాలో రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రైతు భరోసా విషయంలో రైతులకు ఇచ్చిన మాట తప్పాడన్నారు. రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి పూర్తిస్థాయిలో చేయకుండా మోసం చేశాడన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, టీపీటీడీసీ మాజీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, సెస్ డైరెక్టర్ దార్నం లక్ష్మీనారాయణ, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్, జనవరి 6: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. తంగళపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ ఎంపీపీ పడిగెల మానస, మాజీ సర్పంచ్ శివజ్యోతి, నేతలు బండి జగన్, మదన్మోహన్, సత్యనారాయణరెడ్డి, రాజు, కొత్త సంతోష్‌గౌడ్, సిలివేరి చిరంజీవి, లింగం, కొమురయ్య, అనిల్‌గౌడ్, వెంగళ రమేశ్, కనకరాజ్, తదితరులున్నారు.

బోయినపల్లి, జనవరి 6: మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేశారు. అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య, ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, మాజీ సర్పంచ్ చిందం రమేశ్, బీఆర్ఎస్ నాయకులు నిమ్మ శ్రీనివాసరెడ్డి, ఈడ్గు స్వామి, ముద్దం రవి, నాగుల శ్రీనివాస్, హైమద్ హుస్సేన్ తది తరులున్నారు.

గంభీరావుపేట, జనవరి 6: ఎన్నికల్లో భాగంగా రైతులకు భరోసాపై ఇచ్చిన మాట మేరకు ఎకరాకు రూ.15 వేలను ఇవ్వాల్సిందేనని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నిరసనలో మాట్లాడారు. కార్యక్రమంలో నేతలు వంగ సురేందర్ రెడ్డి, లింగన్నగారి దయాకర్‌రావు, గంద్యాడపు రాజు, హన్మంత రెడ్డి,

సిరిసిల్ల రూరల్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నేతలు

వెంకటి యాదవ్, రాజేందర్, వహీద్, లింగంయాదవ్, రత్నాకర్, చేరాల వెంకటస్వామి గౌడ్, చెవుల మల్లేశం, రాజు పాల్గొన్నారు.

చందుర్తి : జనవరి 6: ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పిలుపు మేరకు మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఇక్కడ కేడీసీసీబీ డైరెక్టర్ జలగం కిసాన్ రావు, బీఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు ఈర్లపల్లి రాజు, ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాజీ సర్పంచులు మరాటి మల్లిక్, సంటి బాబురావు,దమ్మ ఆనంద్, లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ పెగ్గర్ల రమేష్ రావు, యువజన విభాగం నాయకులు, సోషల్ మీడియా వారియర్స్, కార్యకర్తలున్నారు.

ముస్తాబాద్, జనవరి 6 : బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు ముస్తాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బీఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మనసు మార్చాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు, పట్టణాధ్యక్షుడు నరసింహారెడ్డి నాయకులు సర్వర్ పాషా, సహకార సంఘం ఇన్‌చార్జి చైర్మన్ మెరుగు రాజేశం గౌడ్, ఎల్లం మనోహర్, శీలం స్వామి, కొమ్మెట రాజమల్లు, సంతోష్ చందర్‌రావు, సుమతి, కుర్ర సావిత్రి నాయకులున్నారు.

వీర్నపల్లి , జనవరి 6: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్ నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆందోళన నిర్వహించగా, ఆయన మాట్లాడారు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ మారుతీరెడ్డికి వినతిపత్రం అందించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, మాజీ జడ్పీ కో అప్షన్ చాంద్‌పాషా, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు గుగులోత్ శ్రీరాంనాయక్, ఉపసర్పంచుల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు బోయిని రవి, నేతలు భగవంతం, రజనీ, చిరంజీవి, రాజం, తదితరులున్నారు.

కోనరావుపేట, జనవరి 6: మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు అంతా కలిసి రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఇక్కడ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, నేతలు గోగు ప్రతాపరెడ్డి, చంద్రయ్యగౌడ్, మందాల శ్రీనివాస్, గంగసాని రమణారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట : నిరసనలో పాల్గొన్న బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట ఆగయ్య, నాయకులు

అబద్ధాల పునాదులపై ఏర్పడ్డ ప్రభుత్వం

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య

ఎల్లారెడ్డిపేట, జనవరి 6: అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. రైతును దగా చేసిన పలు అంశాలపై బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అబద్ధాల సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో రైతుకు ఎకరానికి రూ.17500 ఇవ్వాల్సి ఉందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి అడిగిన వారిపై బూతులకు దిగుతున్నాడని దుయ్యబట్టారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్లు, అందె సుభాశ్, గుల్లపల్లి నర్సింహారెడ్డి, కొండ రమేశ్, మాజీ జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ నాయకులు అఫ్సరున్నీసా, ఎన్గందుల అనసూయ, జబ్బార్, అజ్మీరా తిరుపతినాయక్, భూక్యా శంకర్‌నాయక్, పాశం దేవరెడ్డి, సీత్యానాయక్, మజీద్, గడ్డి సురేశ్, పందిల్ల పరశురాములు, ఎన్గందుల నర్సింలు, తదితరులున్నారు.

ముస్తాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి మనస్సు మార్చాలని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వీర్నపల్లి : నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చందుర్తి : నిరసనలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

రైతులకు వెళ్లేందుకు దారి పునరుద్ధరించండి

చందుర్తి, జనవరి 6: మండల కేంద్రం శివారులోని న్యూ ట్యాంక్ 450 రిజర్వాయర్ నుంచి వెళ్లే కుడివైపు డిస్ట్రిబ్యూటర్–కెనాల్‌కు రెండువైపులా స్థలాన్ని కొందరు రైతులు ఆక్రమించడంతో పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని రైతులు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. కాల్వ చివరి వరకు కూడా రోడ్డు ఉండేలా చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలని రైతులు కోరారు. ఇక్కడ రైతు సంఘం నాయకులు చిలుక పెంటయ్య, మర్రి రాజు, మోత్కుపల్లి దేవయ్య ఉన్నారు.

జాతీయస్థాయి చెస్ పోటీలకు ఎంపిక

వేములవాడ రూరల్, జనవరి 6 : వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన కట్టా వినయ్‌కుమార్ జాతీయస్థాయి చెస్ పోటీలకు ఎంపికయ్యారని యువజన సంఘాల అధ్యక్షుడు సోమినేని బాలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెన్నైలోని వెల్‌టెక్ యూనివర్సిటీలో ఈ నెల 8 నుంచి 11 వరకు జరిగే జాతీయస్థాయి చెస్ పోటీల్లో పాల్గొననున్నాడు. వినయ్‌కుమార్ ఎంపికపై చైతన్యయూత్ క్లబ్ అధ్యక్షుడు చందనం కిశోర్, కోచ్ అనిల్ అభినందించారు.

ఆయకట్టుకు సాగు నీరందించాలి

గంభీరావుపేట, జనవరి 6: మండలంలోని మల్లారెడ్డిపేట పరిధి ఆయకట్టు భూములకు ఎగువ మానేరు నుంచి సరిపడా సాగు నీరందించాలని ఆయకట్టు రైతులు సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. నర్మాల ఎగువ మానేరు నుంచి మల్లారెడ్డిపేట ఆయకట్టుకు డీ–7 కాలువ ద్వారా సరిపడా సాగు నీరందించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో రైతులు శెట్టి రవి, కమటం రాజేందర్, హన్మాండ్లు, మల్లేశం, తిరుపతి, రాజం, మాకాలి, అంజయ్య తదితరులున్నారు.

ఎస్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ

వీర్నపల్లి, జనవరి 6: మండలంలోని భూక్యాతండా పరిధి రాశిగుట్టతండాలో ఎస్టీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకులు సోమవారం భూమిపూజ చేశారు. సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం మాట్లాడుతూ, ఎమ్మెల్యే కేటీఆర్ చొరవతో రూ.4 లక్షల నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. ఇక్కడ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్‌నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్, మా జీ జడ్పీ కోఆప్షన్ చాంద్‌పాషా, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు గుగులోత్ శ్రీరాంనాయక్, ఉపసర్పంచ్‌ల ఫోరం మాజీ మండలాధ్యక్షుడు బోయిని రవి, నేతలు మోహన్, గంగారం ఉన్నారు.

హమాలీ సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్, జనవరి 6: సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు మాట్లాడుతూ, ఆరు రోజులుగా సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులు సిరిసిల్ల, వేములవాడల్లో సమ్మె చేస్తున్నారన్నారు. సమావేశంలో పుప్పాల రాజేశ్, బీ మల్లయ్య, శివలింగం, రాజిరెడ్డి, జాంపెల్లి వెంకటేశం, రాగుల భద్రయ్య, పుప్పాల దుర్గయ్య, దేవయ్య, కిరణ్, వెంకట్, మోహన్ ఉన్నారు.

ఏజీపీ ప్రశాంత్ కుమార్‌కు ఘన సన్మానం

వేములవాడ, జనవరి 6: వేములవాడ సబ్ కోర్టు ఏజీపీగా బాధ్యతలు స్వీకరించిన న్యాయవాది బొడ్డు ప్రశాంత్ కుమార్‌ను వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానించినట్లు సోమవారం అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు.కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, రేగుల దేవేందర్, కోళ్ల శ్రీనివాస్, పొత్తూరు అనిల్ కుమార్, ప్రతాప సంతోష్, పెంట రాజ్ కుమార్, నక్క దివాకర్, కాతుబండ నర్సింగరావు, కటకం జనార్ధన్, రాజూరి రమేశ్, గొంటి శంకర్, గుజ్జ మనోహర్, నాగుల సంపత్, బొజ్జ మహేందర్, గంగరాజు, అభిలాష్, నవీన్, మహేశ్, మహిళా న్యాయవాదులు సుజాత, అన్నపూర్ణ, పద్మ,సరితలున్నారు.

జిల్లా టీజీవో అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల నియామకం

ఎన్ భీమ్యానాయక్ నుంచి ప్రచార కార్యదర్శిగా ప్రొసీడింగ్ అందుకుంటున్న డీపీఆర్వో శ్రీధర్

కలెక్టరేట్, జనవరి 6: జిల్లాలోని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యుల నియామకమైంది. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా శివనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహెచ్‌ఎంఎల్ మోతీలాల్, జాయింట్ సెక్రటరీగా ఈఈ రోడ్లు భవనాల శాఖ కార్యాలయంలో డీఎంవోగా పనిచేస్తున్న అనిల్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీగా జిల్లా పౌర సంబంధాల అధికారి వంగరి శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వేములవాడ మిషన్ భగీరథ గ్రిడ్ చెందిన ఏఈఈ కంది వినయ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన ఆఫీస్ బేరర్స్ నియామక పత్రాల ప్రొసీడింగ్‌ను అదనపు కలెక్టర్ భీమ్యానాయక్ చేతుల మీదుగా సంబంధిత అధికారులకు అందించారు. ఇక్కడ టీజీవో అధ్యక్షుడు సమరసేన, సెక్రెటరీ జబీ, సహ అధ్యక్షుడు జోగం రాజు, కోశాధికారి అహ్మద్ రసూల్, ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, అబ్దుల్ వాజీద్, జా యింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చంద్రకళ, అనిల్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర్, ప్రచార కార్యదర్శి వంగరి శ్రీధర్, క్రీడల కార్యదర్శి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు కవిత, వినయ్ తదితరులున్నారు.

రాజన్న ఆలయంపై రాష్ట్ర ప్రభుత్వ చిన్నచూపు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ

వేములవాడ, జనవరి 6: రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయంపై చిన్నచూపు చూస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం వేములవాడ పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాజన్న ఆలయానికి బదిలీపై వచ్చిన యాదగిరిగుట్ట ఉద్యోగులు ఒక్కొక్కరిగా అక్కడికి డిప్యూటేషన్‌పై వెళుతున్నారన్నారు. కానీ అక్కడ పనిచేస్తున్న రాజన్న ఆలయ ఉద్యోగులను గాని, ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన ఉద్యోగులను కానీ తిరిగి రాజన్న ఆలయానికి పంపకుండా ఆలయంపై వివక్ష చూపుతోందని ఆరోపించారు. వచ్చే మహాశివరాత్రి జాతరకు భక్తుల తాకిడి కూడా ఎక్కువగా ఉంటుందని ఉద్యోగులను సర్దుబాటు చేసి ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణస్వామి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు మహేశ్, నాయకులు శేఖర్, రాహుల్ ఉన్నారు.

పథకం ప్రకారమే చిన్నారి అపహరణ..!?



వేములవాడ పార్వతీపురం వసతి సముదాయంలోని సీసీ కెమెరాకు చిక్కిన మహిళల చిత్రం

వేములవాడ, జనవరి 6: రాజన్న సన్నిధిలో చిన్నారి అద్వితను పథకం ప్రకారమే అపహరించినట్టుగా తెలుస్తోంది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం చింతలపల్లికి చెందిన లాస్య మధు దంపతులు. వీరికి ఇద్దరు కుమార్తెలు. మధు కొమురవెల్లి ఆలయంలో పూజారిగా పనిచేస్తుండగా, పెద్ద కూతురు వైష్ణవి కరీంనగర్‌లోని ఓ రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్లో ఉండి చదువుతున్నది. ఇక లాస్య తన నాలుగేళ్ల అద్వితతో కలిసి గ్రామంలోనే ఉంటోంది. అయితే ఆమె ఆరోగ్యం సరిగా లేకపోవడం, మానసిక పరిస్థితి కూడా కొంత బాగా లేకపోవడంతో అప్పుడప్పుడూ రాజన్న సన్నిధికి వచ్చి నిద్ర చేసి మొక్కులు తీర్చుకుంటుంది. ఆలయ పరిసరాల్లో ఉండే ఓ మహిళతో లాస్యకు పరిచయం ఏర్పడింది. రాజన్న సన్నిధిలో నిద్ర చేసి ధారణ చేసుకుంటే ఆరోగ్యంతో పాటు కుటుంబ సమస్యలు పోతాయని ఆమె నమ్మించడంతో గత డిసెంబర్ 15న తన కూతురు అద్వితతో కలిసి లాస్య ఇక్కడికి వచ్చినట్లు బంధువుల ద్వారా తెలిసింది. అయితే లాస్య ఆలయ పరిసరాలలో తిరుగుతున్న క్రమంలో గమనించిన ఆమె సోదరుడు గంగ స్వామి మిత్రులు, అతనికి 28వ తేదీన సమాచారం ఇచ్చారు. వెంటనే అతను ఆలయానికి వచ్చి వెతికి సోదరిని గుర్తించాడు. ఆమె దగ్గర అద్విత లేకపోవడంతో ఎక్కడ ఉందని..?' అడిగాడు. పొంతన లేని మాటలు చెప్పడంతో అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన పోలీసులు ఆలయ పరిసరాల్లోని సీసీ కెమెరాలు పరిశీలించగా, గత నెల 22, 23 తేదీల్లో లాస్య, తన కూతురు అద్వితతో పాటు మరో మహిళతో ఉన్నట్లుగా గుర్తించి విచారణ ప్రారంభించారు.

ముమ్మర అన్వేషణ

చిన్నారి అద్విత ఆలయ పరిసరాల్లో ఉన్నట్లుగా గుర్తించి, ప్రత్యేక బృందాలతో విచారణ వేగవంతం చేశారు. సీసీ ఫుటేజీలు క్షుణ్ణంగా పరిశీలించి ముగ్గురు మహిళలు చిన్నారిని అపహరించినట్లుగా ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. అయితే వారు బస్టాండ్ చేరుకొని అక్కడి నుంచి కరీంనగర్ మీదుగా వరంగల్ చేరుకున్నట్లుగా గుర్తించారు. ఫుటేజీల్లో దొరికిన చిత్రాలతో విచారణ ముమ్మరం చేపట్టినట్లు తెలిసింది. ఈ క్రమంలో చిన్నారి అపహరణను ఎస్పీ అఖిల్ మహాజన్ సీరియస్‌గా తీసుకున్నారు. ఐదు బృందాలుగా ఏర్పాటు చేసి తనిఖీలను ముమ్మరం చేశారు. అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రాంతాలకు కూడా బృందాలు వెళ్లి ఆరా తీస్తున్నట్లు సమాచారం. అంతేకాదు చిన్నారి అపహరణ టైంలో ఆలయ పరిసరాల్లోని సెల్ ఫోన్ టవర్ల ద్వారా కాల్ డాటాను పోలీస్ యంత్రాంగం సేకరించినట్లు సమాచారం. ఇందులో 40 వేలకు పైగా ఫోన్ కాల్స్ ఉండగా, వాటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నది.

అనుమానిత మహిళల చిత్రాల విడుదల

చిన్నారిని తమ వెంటబెట్టుకొని ఆలయ పరిసరాల్లో తిరిగిన మహిళలతోపాటు చిన్నారి చిత్రాలను పోలీసులు విడుదల చేశారు. అన్ని సామాజిక మాధ్యమాలలో పోస్టు చేసి ఆచూకీ తెలియజేయాలని కోరుతూ, సమాచారం ఇచ్చిన వారికి పరిహారం అందజేస్తామని వేములవాడ పట్టణ పోలీస్ శాఖ ప్రచారం చేస్తున్నది. అయితే పది రోజులుగా ముమ్మర విచారణ చేస్తున్నప్పటికీ బాలిక ఎక్కడ ఉందనే విషయంలో పూర్తిస్థాయి స్పష్టత లేకపోవడం కుటుంబ సభ్యులను కలవరపెడుతుండగా, అటు కొడిమ్యాల మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

చోరీ కేసులో రెండేళ్ల జైలు

వేములవాడ రూరల్, జనవరి 6 : రెండు దొంగతనం కేసులో నిందితుడికి రెండు సంవత్సరాల జైలు శిక్ష రూ.2 వేల జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి సోమవారం తీర్పు వెల్లడించిన్నట్లు వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ పేర్కొన్నారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గుర్రవానిపల్లిలో మేకల లక్ష్మీ, నిజామాబాద్ చెందిన చెవుల సంపూర్ణ మెడలోంచి బంగారు పుస్తెలతాడు దొంగలించిన ఘటనలో మానకొండూరు మండలం ఊటూరుకు చెందిన వడ్డేపల్లి అలియాస్ ఎరుకల సత్యంపై 2018 మార్చి 26న రెండు కేసులు నమోదు కాగా విచారణ చేసి నిందుతుడిని పట్టుకొని రిమాండ్ తరలించారు. కాగా ఒక కేసులో రెండు సంవత్సరాల జైలు శిక్ష రెండు వేల జరిమానా, మరో కేసులో రెండు నెలల జైలు శిక్ష, వెయ్యి జరిమానా విధించినట్లు న్యాయమూర్తి జ్యోతిర్మయి తీర్పును వెల్లడించిన్నట్లు సీఐ పేర్కొన్నారు.

స్విమ్మింగ్ పూల్ నిర్వాహకుడికి ఏడాది జైలు

గాంధీ చౌక్, జనవరి 6: సరైన పర్యవేక్షణ లేకుండా స్విమ్మింగ్ పూల్ నిర్వహించి వ్యక్తి మృతికి కారణమైన నిర్వాహకుడికి ఏడాది జైలు శిక్షతో పాటు రూ.2వేల జరిమాన విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ సోమవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు సిరిసిల్లకు చెందిన చల్ల రవి స్విమ్మింగ్ పూల్ నిర్వహించేవాడు. మార్చి 21, 2015న సిరిసిల్లకు చెందిన మెరుగు శివ ఈత నేర్చుకోవడానికి తన స్నేహితులతో కలిసి స్విమ్మింగ్ పూల్‌కు వెళ్లాడు. ఈత రాకపోవడంతో శివ నీటిలో మునిగి చనిపోయాడు. సరైన పర్యవేక్షణ లేకుండా స్విమ్మింగ్ పూల్ నిర్వహించి తన కొడుకు మృతికి కారణమైన స్విమ్మింగ్ పూల్ నిర్వాహకుడిపై తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ కేసును వాదించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడు రవికి శిక్ష విధించారు.

ముగ్గురిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

ఇల్లంతకుంట, జనవరి 6 : మండలంలోని సిరికొండ గ్రామానికి చెందిన ముగ్గురిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశామని ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ సోమవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం, గ్రామానికి చెందిన దాసరి ప్రశాంత్ ఫిర్యాదు మేరకు గ్రామానికి చెందిన గొల్లపల్లి అజయ్ గౌడ్, గొల్లపల్లి అనిల్ గౌడ్, గొల్లపల్లి కనకవ్వ మీద ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశామని ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. వీరు ఇరువురి మధ్య భూ సమస్య ఉందని ఇందులో భాగంగా కులం పేరుతో దూషించారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

వన్యప్రాణుల వధ

అడవిలో చెట్టుకు వేలాడుతున్న దుప్పి తల, చర్మం

కోనరావుపేట, జనవరి 6: వన్యప్రాణులు, అటవీ జంతువులు వేటగాళ్ల చేతిలో బలవుతున్నాయి. వేటగాళ్లు వెంటాడి వధిస్తున్నారు. వేటగాళ్ల పనులకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని, అటవీశా ఖ అధికారులు దృష్టి సారించాల ని జంతుప్రేమికులు కోరుతున్నా రు. సోమవారం కోనరావుపేట మండలంలోని శివంగాళపల్లి అట వీ ప్రాంతంలో వేటగాళ్లు దుప్పిని వధించారు. అక్కడే ఉన్న చెట్టుకు తల కిందులుగా వేలాడిదీసి మాం సం తీశారు. ఇటీవల కూడా మర్తనపేట గ్రామ శివారులో ఇలాగే జరిగింది. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు, పోలీసులు వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, జంతుప్రేమికు లు కోరుతున్నారు. ఈ విషయమై డీఆర్వో మోహన్‌లాల్‌ను ఫోన్‌లో వివరణ కోరగా అటవీ ప్రాంతంలో దుప్పిని వధించినట్లు త మ దృష్టికి రాలేదని చెప్పారు. వెంటనే వారిని గుర్తించి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

పేద కుటుంబానికి పెద్ద కష్టం

- క్యాన్సర్‌తో బాధపడుతున్న ఇంటి పెద్ద
- దాతల సాయం కోసం ఎదురుచూపు



దవాఖానలో చికిత్స పొందుతున్న రజిత

కోనరావుపేట, జనవరి 6: పేద కుటుంబానికి పెద్ద కష్టం వచ్చిపడింది. కోనరావుపేట మండలంలోని మామిడి పల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన లోకుర్తి రజిత మహిళ కూలీ పనిచేస్తూ కుటుం బ భారాన్ని మోస్తుంది. భర్త తన వెంట లేక ఇద్దరు కూతుళ్లను కైకిలికి వెళ్లి సాకుతుంది. ఈక్రమంలో ఆరోగ్యం సరిగా లేక దవాఖానకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోగా క్యాన్సర్ వచ్చిందని తెల్పిచెప్పారు. ఇటీవల వ్యాధి మరింత తీవ్రం కావడంతో కరీంనగర్‌లోని ఓ దవాఖానకు వెళ్లింది. పరీక్షించిన వైద్యులు రోజురోజుకూ ఆరోగ్యం క్షీణిస్తుందని చికిత్స కోసం రూ.5 లక్షలు అత్యవసరమని చెప్పడంతో కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. దాతలు సాయం చేసి తమ తల్లిని కాపాడాలని రజిత కూతుళ్లు వినీల, వినీత వేడుకుంటున్నారు.

సాయం అందించేవారు సంప్రదించాలి

ఫోన్ పే నెంబర్: 7993268667, లోకుర్తి రజిత : బ్యాంక్ పేరు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంకు ఖాతా నంబర్: 62283641961, బ్రాంచ్ : వేములవాడ, ఐఎఫ్‌సీ కోడ్: SBIN0020147

ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

కలెక్టరేట్, జనవరి 6 : జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. మొత్తం 126 దరఖాస్తుల వచ్చాయి.ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా ఇక్కడ ఆయా శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

నేషనల్ హైవే రూట్ మ్యాప్ మార్చాలని తీర్మానం

సిరిసిల్ల టౌన్, జనవరి 6: సిరిసిల్ల మొదటి బైపాస్ మీదుగా మంజూరు చేసిన నేషనల్ హైవే రూట్ మ్యాప్‌ను పట్టణ శివారు ప్రాంతం మీదుగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ పాలకవర్గం తీర్మానించినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ తెలిపారు. సో మవారం మున్సిపల్ సమావేశ మందిరంలో జరిగిన కౌన్సిల్ స మావేశం అనంతరం పాలకవర్గం ఆమోదం తెలిపిన ఎజెండా వివరాలను చైర్‌పర్సన్ మీడియాకు వెల్లడించారు. మొత్తం 31అంశాలతో కూడిన అజెండాకు పాలకవర్గం ఆమోదం తెలిపిందన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కమిషనర్ లావణ్య, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా గరిపెల్లి నిఖిల్, S/o. సాయి వెంకటేశం, R/o. భీమేశ్వరాలయం రోడ్, ఐస్ ఫ్యాక్టరీ ఎదురుగా, వేములవాడ, రాజన్న సిరిసిల్ల జిల్లా గారు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడలో సర్వే నెం. 1810, విస్తీర్ణం 304.26 చ.గ.లలో గృహనిర్మాణం చేయుటకు లోను నిమిత్తము 'MAHINDRA RURAL HOUSING FINANCE LTD, కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ గరిపెల్లి నిఖిల్ గారు ఇట్టి ప్రాపర్టీని గరిపెల్లి హేమంత్, S/o. సాయి వెంకటేశం, R/o. భీమేశ్వరాలయం రోడ్, వేములవాడ గారి నుండి రిజిస్టర్డ్ జాయింట్ రైట్స్ రిలీజ్ డీడ్ నెం 8196/2024 ద్వారా పొందియున్నారు. ఇట్టి ప్రాపర్టీ యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెంబర్లు 5874/2013, 2231/2011 గలవి పోయినవని గరిపెల్లి నిఖిల్ గారు తెలిపినారు. కావున ఇట్టి డాక్యుమెంట్లపై లేదా పై ప్రాపర్టీపై ఎవరికైన అభ్యంతరములు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో మహీంద్రా రూరల్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, కరీంనగర్ బ్రాంచ్ వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: సం/- సాన చంద్రమోహన్ అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303, శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్. సెల్: 9666077777, 9141499999.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT VEMULAWADA

M.C.No. 6 of 2024

Between:-

Smt.Konda Sumalatha and others ...Petitioners

And

Konda Ramesh ...Respondent

NOTICE

WHEREAS the above named Petitioner has made in application Under Section 125 of Cr.P.c to this Court.

To

Konda Ramesh S/o.Vishawanatham, aged:35years, Occ: Business, R/o.H.No. 9-4-107, Bhagavanthraonagar, Vemulawada Town and Mandal of Rajanna Sircilla District.

You are hereby required to appear in this court in person or by a pleader duly instructed on the 30th Day of JANUARY 2025 at 10-30 AM to show cause of against the Application, failing which the said Application will be heard and determined.

// BY ORDER OF THE COURT //

Sd/- MOGILI SUJATHA

Advocate LL.B,L.L.M.,

H.No.10-5-100, Laxmipuram , Vemulawada, Dist: Rajanna Sircilla.